REGD. NO. M. 3152 ఎన్నికల అనుబంధం 0-2-0 ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 50
★
11—12—51
మంగళవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకటాామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# ఉదయగిరి తాలూకా పరిస్థితిచూస్తే ప్రకాశం పంతులుగారికే నిరుత్సాహం కలిగిందట !-

## అందువల్లనే మూడురోజులపర్యటన ఒక్క రోజులోపూర్తయింది!

గోపాలరెడ్డిగారి బృందం రెండు వ్యాన్లు, ఒక కారు, ముప్పైమంది ప్రచారకులతో ఉదయగిరి తాలూకాలో పనిచేస్తున్నది. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు కూడా కొన్ని ప్రాంతాలకు వెళ్లి వచ్చారు. కొద్ది ప్రదేశాల్లో కమ్మవారు తప్ప తక్కిన చోట్లలో కమ్మవారు, ఇతర అన్ని వర్గాలు, రెడ్డిగారికి అనుకూలంగా వున్నవి. ఉదయగిరి అంతా పూర్తిగా గోపాలరెడ్డిగారికే పనిచేస్తున్నది. ముస్లిములు మరీ కట్టుబాటుగా రెడ్డిగారి వైపునే కాంగ్రెసుకు పనిచేస్తున్నారు. వితవృద్ధుడు అనుకొన్న బాబు సాహెబుగారిలో నూతనోత్సాహం చూచి తీరవలసిందే. జాఫరు సాహెబు మున్నగు ప్రముఖులు తీవ్ర పట్టుదలతో వున్నారు. ఎదుటి పక్షంవారు ఎక్కడైనా దౌర్జన్యం చేపాలన్నా దాన్ని అణచి వేస్తున్నారు. సహిస్తున్నారు. రామకృష్ణారెడ్డిగారి పత్రిక బాబు సాహెబు, జాఫరు సాహెబుగార్లను ఉద్రేకించి తూలనాడినా వారు నిగ్రహంగా వ్యవదం గమనార్హం. శ్రీ గోపాలరెడ్డిగారు కూడా 13, 14, 15 తేదులలో అన్ని గ్రామాలలో సంచరించబోతున్నారు మొత్తంకి కోవూరు తాలూకాకంటే గోపాలరెడ్డిగారికి ఉదయగిరి తాలూకే చాల విజయవంతంగా వున్నది.

చెన్నారెడ్డి సోషలిస్టు విన్నకే ఆ తాలూకాకు దిగివాడట ఆయన ప్రచారంకూడా కొద్దికొద్దిగా సాగుతున్నది.

కోవి రామయ్యచౌదరి పలుకుబడి చుట్టు ప్రక్కల రెండుమూడు గ్రామాలలోను, కమ్మవారుండే ప్రదేశంలో కొన్నిచోట్ల మాత్రమే వున్నది. తక్కిన ప్రదేశాలలో ఎక్కడా చెప్పదగినంతలేదు.

### ప్రకాశం పంతుల ప్రచారం

పంతులు 7 తేది ఉదయగిరి, దుత్తలూరు



చీకిరేకోడ్డ, సీతారాంపురం, వర్రవాడ, వింజమూరు గ్రామాలలో మీటింగులు పెట్టి ఉపన్యాసాలిచ్చారు. ఒక్క వింజమూరులో తప్ప ఎక్కడమంది ప్రజలు కూడా సమావేశం కాలేదు. విషయం అంతా పొలపాటేను. తన్ను గద్దె దింపారు తన్ను పడగొట్టారు ఇత్యాదులు. పంతులుగారు కూడా వుత్సాహంగాలేదు. ఉదయగిరి పరిస్థితులు తన పక్షంవారు మద్రాసులో చెప్పినదానికిన్నీ, ఆయన చూచినదానికిన్నీ సహా ప్రాంతం లేదావున్నది. ఈయన ప్రచారంవల్ల ఉదయగిరి తాలూకాలో ఒక్కఓటుకూడా ప్రజాపార్టీ అభ్యర్థికి రాదు అని దృఢంగా తేలిపోయింది. ఈనిరుత్సాహము, ఆయన కేంద్రంలో గ్రము ఈ రెంటివల్ల సంచారం ముగించుకొని మద్రాసు వెళ్లారు.

జిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంటు శ్రీనివాసులురెడ్డి, మాజీ ప్రెసిడెంటు బంగ్లా కోదండరామిరెడ్డిగారలుకూడా 9 తేది ఉదయగిరి తాలూకాకు వెళ్లారు.

ఆర్య వైశ్యులుమాత్రం కొండరు పార్లమెంటు ఓటు వెంకటరంగం శెట్టిగారికి ఇస్తావన్నారట అట్టివి కాంగ్రెసు పార్లమెంటు అభ్యర్థివిషయం మాత్రమేగా వుండవలెని, కిందుఓట్లు కాంగ్రెసుకే ఇవ్వవలసినట్లు గట్టిగా ప్రచారం చేయమని రామిరెడ్డిగారు చెప్పడం గమనించదగినది.

వేమూరు లక్ష్మయ్య 8 రాత్రి ప్రకాశం పంతులును నెల్లూరులో దర్శించి, విద్యుత్తుగుర్తు విపరీతంగా ఉదయగిరితాలూకాకు తరలించినారు అని ప్రజారాజ్యంలో ప్రకటించిన విషయాన్ని గూర్చి అడుగగా అదంతా పరిశుద్ధమైన అబద్ధమని ఖండితంగా చెప్పినాడట, తప్పుడు ప్రచారంవల్ల ఏమిలాభం, నిజం నిలకడమీద తెలియదా?

---

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు అఖండ విజయం

ఇంతవరకు ఫలితములు ప్రకటించిన 31 స్థానాలలో 22 గెల్చుకున్నది

దేశంలో ప్రప్రథమంగా ఎన్నికలు జరిగిన హిమాచల ప్రదేశ్‌లో కాంగ్రెసు అఖండ విజయం చేకూరింది కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన కృపలానీపార్టీ, అంబేద్కర్ పార్టీ, హిందూమహాసభ, రామరాజ్యపరిషత్తులు అక్కడ ఎన్నికలలో బుడిబిచెట్టి వట్టయింది.

మొత్తం 36 స్థానాలలో యింతవరకు 31 స్థానాల ఎన్నిక ఫలితాలు ప్రకటించబడినాయి. అందు:-

| | |
|---|---|
| కాంగ్రెస్ | 22 |
| స్వతంత్రులు | 7 |
| కృపలానీపార్టీ | 1 |
| అంబేద్కర్ పార్టీ | 1 |

హిందూమహాసభ, రామరాజ్యపరిషత్తుల అభ్యర్థులు అయిపులేకుండా పోయారు.

# ఏ. సి. సుబ్బారెడ్డిగారిపై అభాండాలు

### కాయలుగాచే చెట్టుకే రాళ్లదెబ్బలన్నట్లు పనిచేసేవారిపైనే విమర్శలు !

ఏ. సి. సుబ్బారెడ్డిగారిమీద 'ఒక ఓటరు' అనేపేరుతో గూడూరు నేషనల్ ప్రింటర్సులో ఒక కరపత్రం ముద్రింపబడి ప్రకటింపబడ్డది. పేరు వేసుకోడానికి భయపడే వ్యక్తి ఎందుకు రంగంలోకిదడం? దాంట్లో చెప్పినవిషయాలు గోపాలరెడ్డిగారికి పంగనామాలుపెట్టాడని, స్వతంత్రపార్టీ ధ్వంసంచేశాడని, దేవుడు సొత్తు దుబారాచేశాడని, హోల్‌సేల్ స్టోర్సు ధర్మసత్రంగా వినియోగపడుతున్నదని, ఇత్యాది.

గోపాలరెడ్డిగారిని బలపరించాడ లేదా వారిరువురి మధ్య ప్రేమ కలహాలకు సంబంధించిన కృతాభిప్రాయమే గాని పబ్లిక్కు సంబంధించినది కాదు. పైన గోపాలరెడ్డిగారే తీవ్రంగా ఏ.సి. రెడ్డికి అనుకూలంగా తిరిగి ప్రచారం చేస్తున్నందువల్లకు ఈ విమర్శకు తావులేదు. పైగా తానెప్పుడు గోపాలరెడ్డిగారిమీద కుట్రపన్నలేదని, అట్టిది జరగదని, తనకు గోపాలరెడ్డిగారియందున్న ప్రేమవిశ్వాసాలు మున్ముందు ఆచరణలో తెలియగలవని చెప్తూ ఆవిషయాన్ని తీవ్రంగా ఏ. సి. ఖండించారు.

రెండవది స్వతంత్రపార్టీ ధ్వంసంచేశాడని. అది ఆతనుచెప్పేవాదంబూటి. ఇదిచిన్నవిషయం. దీనికి శాసనసభ అభ్యర్థిత్వానికి సంబంధమేమీ లేదు. అదీగాక ఈ విషయం తుపులో పదిమందిజేరి ఆయనతో మాట్లాడి ఏకాభిప్రాయంగా తేల్చుకోతగిందికూడా.

దేవుడుసొత్తు దుబారా:- వేణుగోపాలస్వామి దేవాలయంనుండి లక్షరూపాయలు కాలేజికి ఇప్పించాడనేది. ఇది నిజంగా ఏ. సి. రెడ్డి చేసిన పెద్దకార్యాలలో ఎన్నదగింది. దీన్ని అందరూ ప్రశంసించ దగినవిషయంగాని, విమర్శించదగింది ఇందులో ఈ మన్మాత్రమూలేదు. అందరికి సంబంధించిన ఒక గొప్ప విద్యాసంస్థాభివృద్ధికి సహాయపడ్డది గాని, సంకుచితంగా కొందరికి మాత్రమే వినియోగపడలేదు. ఇది అన్యాగా గాకుండా మాఫీచేసినా అందరూ సంతోషిస్తారు.

హోల్‌సేలు కోఆపరేటివ్ స్టోరు:- దీని విషయంలో ఇతనొక్కడుగాదు; అత్తివరపు వెంక

—తరువాయి 4వపేజిలో

—తరువాయి 4వపేజిలో

## ఎలక్షన్ అనుబంధాలు

శుక్రవారం వెలువడే మామూలు సంచిక గాకుండా, ప్రతి మంగళవారం ఎన్నికల అనుబంధం వెలువడుతుంది. జిల్లాలోని అన్ని ముఖ్యగ్రామాలలో ఏజంట్లు కావలెను. 25% కమిషను మినహాయించుకొని డబ్బు అడ్వాన్సుగా పంపినవారికే కాపీలు.

—మేనేజరు - జ. రై.

# కొండయ్య నీతి, నిజాయితీ, ప్రజాసేవలివేనా?

★ తాను కమ్యూనిస్టు అభిమాన అభ్యర్థిగా పోటీజేస్తూ, రాపూరులో పార్టీ అభ్యర్థి రమణయ్యకు వ్యతిరేకంగా పనిజేయడం—

★ తాను పేదప్రజల ప్రతినిధినంటూ ప్రజలంటే తెలియని లక్షాధికార్లకు మద్దతివ్వడం— వారివద్దనుండి సహాయంపొందడం—

★ ఎప్పుడూ ధనాఢ్యుల ప్రాపులోవుంటూ సర్వస్వమూ త్యాగం జేశానని మోసగించడం:—

కమ్యూనిస్టుగంగా చినకొండయ్య ప్రజాభిమాని అట. ఆహా హాహా ఎంతబాగున్నదండీ యీ సోత్కర్ష!

ఆత్మకూరుతాలూకా ఎలక్షన్ కమిటీ పేరుతో కొండయ్యగారు మెంబర్లవారీగా కరపత్రాలు పంచుకొన్నారు.

ఇందులో తమాషా ఏమిటంటే, కాంగ్రెస్‌ను దుమ్మెత్తడం, కాంగ్రెసు అభ్యర్థిని తూర్పార బట్టడంతప్పితే, తన వ్యక్తిత్వాన్ని, తాను చేయబోయే ఘనకార్యాలను, తనపార్టీ సిద్ధాంతాల ప్రసక్తి ఎత్తుకోడు! అవి బయటపెడితే తన నిజరంగు బయటపడుతుంది!! తన నీతిలేని తనాన్ని ఎదుటివాడు ప్రశ్నిస్తాడు!!!

ఆయన బయటపెట్టకపోతే పోయాడు. ఆ వ్యక్తి నిజస్వరూపాన్నిగూర్చి కొంత తెలుసుకోడం ఓటర్ల కర్తవ్యమై వున్నది.

దానికిముందు రెండుమాటలు:- దేశంలోని ఆహారకొరతను కాంగ్రెసుకు, కాంగ్రెసుప్రభుత్వాలకు అంటగట్టి, ఆ విమర్శలు-విమర్శలు గాదు తిట్లు—ఆధారంగా తాము లాభపడాలని కాంగ్రెసు వ్యతిరేకపార్టీలన్నీ చూస్తున్నాయి. ప్రజలు తమ విచక్షణాజ్ఞానాన్ని వుపయోగించి తమ దుష్ప్రచారంలోని యదార్థాన్ని గమనించలేరని వారిభావం!

ఆహారసమస్యనుగూర్చి ఆలోచించేటప్పుడు కొన్ని విషయాలను నిష్పక్షికంగా పరిశీలించవలసివుంటుంది. అవి (1) యుద్ధానికిముందు ఇతరదేశాలనుండి ఎంతో ఆహారధాన్యాలు మనదేశానికి దిగుమతి అవుతుండేవి. అవన్నీ నిల్చిపోయ్యాయి. (2) మనదేశంలో గోధుమ, వరి అధికంగా పండిస్తుండిన తూర్పు బెంగాలు, పశ్చిమ పంజాబు, సింధురాష్ట్రాలు, దేశవిభజన మూలంగా పాకిస్థాన్ భూభాగంలోకి పోయ్యాయి. అవిభాజ్య భారతావనిలో సాగువుతుండిన మాగాణిభూమి మొత్తంలో పాకిస్థానుకు మూడో భాగంపోయింది. అసలు న్యాయంగా నూటికి 13 భాగాలుమాత్రం పోవలసివుంది. అంటే మనదేశంలోవుండిన మంచిమాగాణిభూమి అధికభాగం పాకిస్తానుకు పోయినభాగంలో చేరివుండినదన్నమాట. దీనివల్ల ఎంతో కొరతయేర్పడింది. ఒక్క ఆహారధాన్యాలకేగాదు, జనపనార ప్రత్తిపంటభూములన్నీగూడా పాకిస్థాను భూభాగానికి పోవడం, దానివల్ల కలకత్తాలోవున్న జనపనార మిల్లులన్నీగూడా మూలబడివలన్న విషయం గూడా ఈ సందర్భంలో మరచిపోకూడదు. (3) ఇదిగాక సంవత్సర సంవత్సరం బహుళసంఖ్యలో పెరిగిపోతున్నది మన జనాభా. సంవత్సరానికి దాదాపు ఏ 50 లక్షలమందో పెరిగిపోతున్నారు. ఈ అయిదు సంవత్సరాలకు లెక్కవేస్తే జనాభా 2½ కోట్లు అధికమైంది (4) వీటన్నిటికిమించి ప్రకృతిదోషంవల్ల చిన్నమాపు మారింది. అస్సాంలో భూకంపం, బీహార్, యు. పి. లలో తుపానులు, వెల్లువలు, ఇతర చోట్ల అనావృష్టి ఈ అన్నిటికారణంగా అసలు మామూలుగా పండవలసిన పంటగూడా పండకుండాపోయింది. జరుగబోయే సంవత్సరంలో ఒక్క పరిస్థితి తక్కిన రాష్ట్రాలన్నింటిలో తరుగంటే పరిస్థితి ఎంత దుర్భరంగా వుంటుందో బోధపడుతుంది. ఒక్క మదరాస్రాష్ట్రం తీసుకోండి. నెల్లూరుసర్కారుజిల్లాలు తుపానులతో కొట్టుకొనిపోయ్యాయి. తక్కినజిల్లాలు అనావృష్టితో ఎండిపోయ్యాయి. ఈ యేడు వర్షాలులేవు. ఇక పండేదెక్కడ? (5) అభివృద్ధిగా అసలు ప్రభుత్వ అంచనాప్రకారం ఆహార ధాన్యాల పంటభూమి ఇదివరకటికంటే మదరాష్ట్రంలో తగ్గిపోయింది. ఇన్ని ప్రకృతి వైపరీత్యాలు ఒకటి వెంబడి ఒకటి ముంచుకవస్తే ఏప్రభుత్వమైతే ఏమిచేస్తుంది? ఏనాయకుడైతే మాత్రం ఏమిచేయగలడు? అసలు పరిస్థితులను దాచిపెట్టి, ప్రజల బుద్ధులను పెడదారి పట్టించాలనే అరాజక వాదులకు తగిన శిక్ష ఏదో వారే నిర్ణయించడం బాగుంటుంది. ప్రజలు ఈ యదార్థ పరిస్థితులను నిష్పాక్షికంగా పరిశీలిస్తే, వారి దుష్ప్రచారాలను నమ్మరు. సైగా బుద్ధిచెప్పి పంపుతారు.

ఇక కొండయ్యగారి నిజాయితీ, ప్రజాసేవ కొంత పరిశీలిస్తాము.

కొండయ్య ఆదినుండి కమ్యూనిస్టు పార్టీలో వున్నారు. కమ్యూనిస్టు విధ్వంసక కార్యక్రమాన్ని నిన్న మొన్నటివరకు అనుసరిస్తున్నారు. అందరితోపాటు అండర్‌గ్రౌండుకు పోయారు. కాని ఆయనలో ఒక్కసారి మార్పువచ్చింది. అది పార్టీనుండి ఆయన బయటకు గెంటబడ్డ తర్వాత. ఆయన పార్టీనుండి ఎందుకు గెంటబడ్డాడు, ఆ వివరాలు మరోదఫా తెలియజేస్తాము.

ఆయన ప్రజాభిమానట? ప్రజలంటే అభిమానించని మనిషెవ్వరున్నారు? ఈయన అభిమానించి తాలూకాకు గావించిన ఘనకార్యము లేవో చెప్పుమనండి? కమ్యూనిస్టుపార్టీని అర్ధరైట్ చేయడమేనా? కమ్యూనిస్టుపార్టీని అర్ధరైట్ జేసి రైతాంగానికిజేసిన వుపకారాలేమిటి. కమ్యూనిస్టుపార్టీ ప్రచారనిమిత్తంచేసే ప్రదర్శనాలుతప్ప ఒక్క ప్రజాహితకార్యంలో నైనా తలదూర్చాడా కొండయ్య? ఏమిలేకుండా ప్రజాభిమానేమిటి? సిగ్గు! సిగ్గు!!

—తరువాయి 5 వ పేజీలో

> ## రామచంద్రారెడ్డిగారిని వ్యక్తిగతంగా ఎందుకు విమర్శిస్తున్నాము?
>
> బెజవాడ రామచంద్రారెడ్డిగారిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్నామని కొంత మంది అభిప్రాయపడుతున్నట్టున్నది. కాని ఆ పరిస్థితుల్లో విమర్శించవలసి వస్తున్నది పాఠకులు తెలుసుకుంటే ఆ అనుమానానికి ఆస్కారముండదు.
>
> రామచంద్రారెడ్డిగారు ఏ రాజకీయ పార్టీకిచెంది ఎన్నికలలో పోటీచేయడం లేదు. వ్యక్తిగతంగానే పోటీచేస్తున్నారు. వారు ఏ రాజకీయపార్టీకైనా చెందివుండి నిలబడుతుంటే ఆ రాజకీయ పక్షం మంచి చెడ్డలను విమర్శించడానికి ఆస్కారముండేది. ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీనిగాని, సోషలిస్టు పార్టీనిగాని, ప్రజాపక్షాన్నిగాని, మేము ఆ పార్టీ ఆశయాలు, ప్రణాళికల ఆధారంగా విమర్శిస్తున్నాము—వ్యక్తిగతంగా తీసుకోడంలేదు. రామచంద్రారెడ్డిగారు ఏ రాజకీయపార్టీకిచెందక, ఎన్నికలలో పోటీచేస్తున్నారు కాబట్టి, మేము ఆయన్ను వ్యక్తిగతంగా విమర్శించక తప్పడంలేదు. ఈసత్యాన్ని పాఠకులు గమనించడమవసరం. వీరరాఘవరెడ్డి, తదితర స్వతంత్ర అభ్యర్థుల విషయమూ యింతే

## ఆత్మకూరు నియోజకవర్గ ఓటర్లారా! దీర్ఘంగా ఆలోచించి ఒక మార్గానికిరండి!

---

# ★ రాపూరులో దశరథరామయ్యగారి విజయావకాశం ★

### పొరబాటు

✻

గతవారం ఎలక్షన్ సభ్యానోలలో రాపూరు స్థానం పరిస్థితి చర్చిస్తూ తరువాత 8 పేజీని చూడవలెడి, పొరపాటున ఆ తరువాత ప్రకటించబడకపోయినదానికి చింతిస్తున్నాము. రాపూరు సీటు పరిస్థితి ఈవారం పూర్తిగాయిస్తున్నాము.

—సం. జ. రై.

రాపూరుతాలూకాలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దశరథరామయ్యగారు ఆ తాలూకావాడు గాదని, పరాయి జిల్లావాడనుకోడం పొరపాటు. దశరథరామయ్యగారిది కృష్ణ జిల్లా అయినా, దాదాపు పది పన్నెండు సంవత్సరాలుగా గూడూరులోవుంటూ స్థిరనివాసమేర్పరచుకున్నవ్యక్తి. రాపూరు తాలూకా గనుల ప్రాంతంతో సన్నిహితసంబంధం కలిగివున్నాడు. సామాన్యరైతుకుటుంబీకుడు. సమర్థుడు. ప్రజల అవసరాలనుగుర్తించి, పనిచేయగలప్రజ్ఞ, అతని కాలు మెండుగావున్నాయి. అందువల్ల అతను ఆ తాలూకావాడుకాదనేవాదం కేవలం అర్థంలేనిది.

దశరథరామయ్యగారికి తాలూకాఅంతా విరివిగా ప్రచారం జరిగిపోతున్నది. రాపూరులో అంకిరెడ్డి ప్రభృతులు, డాగణంలో కాల్వ రామిరెడ్డి వగైరాలు, సైదాపురంలో సుబ్బారెడ్డి, కలువాయి, విరువూరు ఫిర్కాలలో పద్మనాభయ్య, నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి వగైరాలు దశరథరామయ్యగారికితీవ్రంగా కృషిచేస్తున్నారు. ఇకతాలూకాలోని కాంగ్రెస్ వర్గీయులంతా చెప్పవలసిలేదు.

దశరథరామయ్య, వెంకట్రామిరెడ్డి, పద్మనాభయ్య, నారాయణరెడ్డి ప్రభృతులు గతవారంలో కలువాయి, విరువూరు ఫిర్కాలలో దాదాపు అన్నిగ్రామాలు సంచరించారు. ఎప్పటికపోయినా కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచేవారే. గ్రామాలలో వాతావరణం చూచిన తర్వాత బాబూనాయుడు, రమణయ్య, బొల్లినాయుడు తదితరులు ఎందుకు జేశారా అనిపిస్తుంది,



రాపూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దండిమూడి దశరథరామయ్య

పట్టాభిరామిరెడ్డి కాపవరపు అభ్యర్థిత్వం కొరకు సోషలిస్టుపార్టీ మతంబుర్చుకున్నవాడు. ప్రధమంలో ప్రోత్సహించినవ్యక్తులే విరమించుకోమని సలహాయిచ్చినా విరమించుకోలేదు. గుండవోలు, చిట్టుప్రక్క నాలుగు గ్రామాలలోతప్ప వీరికి బలంలేదు, పనికే లేవాయందరు.

రాపూరు ప్రాంతంలోని జె. సి. కొండయ్యగారిఅనుచరవర్గం నాయుణ్ణే బలపరుస్తున్నదట. ఇచ్చట పద్మనాభయ్యప్రభృతులు తీవ్రంగా పనిచేస్తున్నందువల్ల అక్కడ పూర్తిగాగూడా కొండయ్యమాట చెల్లడంలేదండీ! బాబూనాయుడుగారిని అక్కడతప్ప అనుకునేదెవ్వరూ లేరు! ఎందుకండీ ఈ వృథాప్రయాస?

వెంకునరసింహులుశెట్టి దబ్బుగిబ్బుసరికేను కొని వచ్చాడట. కాని కులం కట్టుబాటుతో ఓట్లువచ్చే అవకాశంపోయేసరికి ఆయన కాళ్ళు చల్లబడుతున్నాయి.

తాలూకా నలుమూలలా కాంగ్రెసుఅభ్యర్థి దశరథరామయ్యగారి పేరుమారుమ్రోగుతున్నది. వారి విజయం తథ్యం!

—

# అధికోత్పత్తిద్వారా ప్రజల ఆర్థికశక్తి పెంచుటే

# కాంగ్రెస్ అభిమతం!

- భారీయంత్ర పరిశ్రమలు, రక్షణ పరిశ్రమలు జాతీయం చేయుట
- ప్రయివేట్ పరిశ్రమలపై ప్రభుత్వ కంట్రోలు అజమాయిషీ
- ప్రజాక్షేమానికి భంగంగాని షరతులపై విదేశీ పెట్టుబడికి స్వాగతం..........

లేక, ఆర్థిక సంపద అంతా యే కొద్దిమంది చేతులలోనో కేంద్రీకృతమై వుండరాదు. పారిశ్రామికాభివృద్ధితోపాటు, జాతీయసంపదకూడ విస్తృతంగా పంపిణీ కావాల. కావునే రక్షణ, భారీ పరిశ్రమలు, జాతీయం కావాలని, ఖనిజ సంపద, రవాణా ఇతర ప్రజోపయోగ పరిశ్రమలన్నీ ప్రభుత్వ స్వామ్యములు గావాల. లేదా ప్రభుత్వ కంట్రోల్ లో వుండాలని ఈదృక్పథంతో నిర్ణయించటమైనది. సామ్యవాద కేంద్రీకరణ పద్ధతిన దేశీయ పారిశ్రామికాభివృద్ధి జరగాలని కాంగ్రెస్ ఆశిస్తుంది.

## పరిశ్రమలాభివృద్ధి

అంతేగాక ఒక ప్రాంతంలో అత్యధికంగాను, మరో ప్రాంతంలో అతి స్వల్పంగాను, మాత్రమే పారిశ్రామిక అభివృద్ధి జరగకుండా,

## కాంగ్రెస్ పారిశ్రామిక విధానం

— పరిశీలకుడు —

దేశమంతటా, సమతలంగా అభివృద్ధి జరగాలని కాంగ్రెస్ అభిమతం.

యుద్ధకాలంలో ప్రజావసర వస్తువుల వుత్పత్తి వినియోగములు వృద్ధి పొందకపోగా, విపరీతంగా తగ్గిపోయినందున, యుద్ధానంతరం ఒక్కుమ్మడిగా విజృంభించిన ప్రజా కోర్కెలు, అవసరాలను తీర్చుటకు అనువుగా పారిశ్రామికాభివృద్ధి జరక్కపోవటము, యుద్ధకాలంలో యేర్పడిన 'నోట్ల ముమ్మరం' తగ్గకపోటం వల్లను పారిశ్రామిక రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక క్లిష్ట సమస్యల నెదుర్కొనవలసి వచ్చింది.

ఉత్పత్తి తగినంతగా పెరక్కపోవటానికి దేశవిభజన, యుద్ధకాలంలో తీరుగా విధివిరామంలేకుండా పనిచేసిన కారణంగా యంత్రాల అరుగుదలకూడ ముఖ్యకారణం.

ఈవిధంగా ఒకవంక తగ్గిపోతున్న వుత్పత్తి, పెరిగిపోతూన్న ధరల మధ్యనుండి కాంగ్రెస్ పారిశ్రామిక విధానం రూపొందవలసివచ్చింది.

## అరాచకం కొనితెచ్చుకుంటామా?

ఈ నూతన కాంగ్రెస్ పారిశ్రామికవిధానం ధనికవర్గాలను కలవరపరిస్తే, శ్రామికవర్గాలకు చిరాకు కల్గించింది. అన్ని పరిశ్రమలను తక్షణమే జాతీయంచేయవలెనే అని కొందరు విమర్శించ ప్రారంభించారు. కాని అది అసలు సాధ్యంగానిపని. అన్ని పరిశ్రమలను ఒక్కుమ్మడిగా జాతీయం చేయాలంటే ప్రభుత్వానికి యెంతో ఆర్థిక, మేధా, మానవ శక్తులు అవసరం. అదిగాక అలా చేసినందువల్ల ఉత్పత్తి పెరుగుదల జరగదు కూడా. కాబట్టి, ధనికవర్గాలచేతుల్లో వున్న అన్ని పరిశ్రమలను వుండనిస్తూ, వాటిపై నిర్బంధాలు పెడుతూ, మరికొన్నింటిని ప్రభుత్వమే ప్రారంభించి నడుపుతూ, ఆచరణయుక్తమార్గం అనుసరించవలసి వచ్చింది.

ఈవిధమైన "మిక్సెడ్ ఎకానమీ" ఏమీ క్రొత్తగాదు. 1920 లో రష్యాలో లెనిన్, ప్రస్తుతం మనదేశానికూడ యీ ధోరణే పడిచినది.

## అన్నిరకాల పరిశ్రమలకు ఒకే ధ్యేయం

తగినంతనిల్వలు, ఆర్థికస్తోమతు, శైతన్యము లేకుండా తొందరపాటుగా పరిశ్రమలను అన్నింటిని జాతీయం చేయుటవలన పారిశ్రామికాభివృద్ధికి దోహదకరం గాకపోగా, పారిశ్రామిక వుత్పత్తి స్తంభించు ప్రమాదం కూడా సంభవించవచ్చును.

అయితే పండిట్ నెహ్రూ చెప్పినట్లు "ప్రయివేట్ మేనేజిమెంటులోని పరిశ్రమలు, జాతీయం చేయబడిన పరిశ్రమలుకూడ ఒకే పరిధిలోని బిందువులుగా ఏక ఆశయసాధనే ధ్యేయంగా నడవాల; నడిపించాల" కావునే ప్రయివేట్ పారిశ్రామిక రంగంపై అనేక నిర్బంధాలు, నిషేధాలు, నియమాలు విధించింది కాంగ్రెస్!

ఈ దృష్టితోనే ప్లానింగ్ కమిషన్ వారు కూడ పారిశ్రామిక అభివృద్ధికి యీక్రింది నిర్బంధాలు విధించటం అవసరమని సూచించిరి.

1. పెట్టుబడి పెంచుకొను విషయం.
2. క్రొత్త పరిశ్రమల స్థాపన, ఉన్నవాటి అభివృద్ధి.
3. విదేశీ మారకం అవకాశాలు.
4. ఎగుమతి, దిగుమతులు.
5. పారిశ్రామిక నిర్వహణ, ధరలు.

## ప్రజల ఆర్థికస్తోమతు పెరగాల

యీ విషయాలపై ప్రభుత్వం నియమాలు, నిర్బంధాలు విధించుట అవసరం అని సూచించబడింది. ఇవన్నీ పారిశ్రామికాభివృద్ధి ఒకు దుడుకులుగా గాక సాఫీగా, ప్రజల ఆర్థిక స్తోమతు పెంపొందించే దృక్పథంతో జరిగేటట్లే దృష్టితో సాధించవలసినవే. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం, ముఖ్యంగా దేశ విభజనానంతరం, భారతదేశంలో పారిశ్రామిక వుత్పత్తి విపరీతంగా తగ్గి, ప్రజావసరాలు మాత్రం దిన దినానికి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితినుండి పారిశ్రామికాభివృద్ధిని సాధించుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేసింది.

## ఉత్పత్తి పెంచుతుంది

1948 లో పారిశ్రామిక సలహా సంఘమును యేర్పరచి, వివిధ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక కమిటీలు నియమించింది.

రానున్న ఐదేండ్లలో అల్యూమినియం వుత్పత్తి 6 రెట్లు, ఆటోమొబైల్ 7 రెట్లు, సిమెంటు 2 రెట్లు, నూలు, బట్టలు 1½ రెట్లు ఎరువులు 2 రెట్లు, గాజు పరిశ్రమ 2 నుండి 5 రెట్లు, కాగితం 1½ రెట్లు, రసాయన పరిశ్రమలు 2 రెట్లు యీవిధంగా వివిధరంగాలలోను ఉత్పత్తి పెంచుటకు పథకములు వేసింది.

ఇవిగాక, పరిశ్రమల టన్నుల ఉక్కు ఉత్పత్తికి, యంత్ర పరికరముల ఉత్పత్తికి, పెన్సిలిన్ లాంటి మందులు ఉత్పత్తికి పూనుకున్నది.

## విదేశీ పెట్టుబడి అవసరమే

వీటన్నింటికి డబ్బు తగినంత గాలేదు. ఇప్పటిదాకా మన మార్కెట్ మందగమనంసాగింది. దేశమూలధనం తగినంతగా లభించకపోవటంవల్ల విదేశీపెట్టుబడికూడ ఆహ్వానించవలసివచ్చింది. పారిశ్రామికంగా వెనుకబడియున్న దేశాలకు విదేశీపెట్టుబడి యెంతో అవసరం. "విదేశీ పెట్టుబడి, విదేశీ నిపుణులను ఆహ్వానించుట నిషేధంగాదు. దేశంలో పెట్టుబడి వ్యక్తమైనప్పుడు ఇండియా కంట్రోలు మేనేజిమెంటు, డైరెక్టరులోవుండే షరతులపైవిదేశీపెట్టుబడిని, టెక్నీషియనులను ఆహ్వానించుట వాంఛనీయమే" అని 1938లోనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించింది. మరియు ఈనాడు దేశంలోని యేపార్టీకూడ విదేశీపెట్టుబడి అనవసరమనటంలేదు!

విదేశీ పెట్టుబడిని యెంతగా ఆహ్వానించినా, చెప్పుకోదగినంతగా క్రొత్త పెట్టుబడి రావటంలేదు. విదేశీ ప్రయివేట్ పెట్టుబడి తగినంతగా రావటం లేనందున అంతర్జాతీయ బ్యాంకునుండి పెట్టుబడిని కోరాం.

## ఇతర అవరోధాలు

పెట్టుబడి లోపమేగాక, ముడి పదార్థముల విషయంలోను దేశం స్వయంపోషకంగాలేదు. దేశంలో జనపనార, ప్రత్తి ఉత్పత్తి తగినంతగా లేకపోయింది. దీనికితోడు, కొరియా యుద్ధం ఒక కొరివిలా వచ్చిపడింది.

మరోవంక యంత్ర పరికరాలు దొరకటంలేదు. దేశంలో యంత్రపరికరాల ఉత్పత్తి లేనందున గత మూడేండ్లలో 300 కోట్ల రూపాయల విలువగల యంత్ర భాగాలు దిగుమతి చేసుకోవలసి వచ్చింది.

పై పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం గత నాల్గేండ్ల కాలంలో యెన్నో ఆటంకాలను, యెదుర్కొని భావిపారిశ్రామికాభివృద్ధికి అన్నీ అమర్చిపెట్టింది. పంచవర్ష ప్రణాళికను కూడ రచించింది. అంతకుమించి మరే పార్టీ కూడ చేయలేదని, నిజ పరిస్థితు లెరిగిన వారెల్లరు అంగీకరించక తప్పదు.

కావున రానున్న ఐదు సంవత్సరాల ఆర్థికాభివృద్ధికి కావలసిన కాంగ్రెస్ కే అవకాశం యివ్వటం మనందరి ధర్మము.

---

## తప్పిపోయిన ఆవు, దూడ

వుదయగిరి తా॥ చిలకపాడుగ్రామంలో నావద్ద ఒక ఆవున్నూ — పెయ్యదూడయున్నూ తప్పివచ్చియున్నవి. స్వంతదార్లు వచ్చి గుర్తులు చెప్పి తోలుకొనిపోవచ్చును. పాలిబరిగా ఒక గిత్త అప్పుడప్పుడు యీ గ్రామ పొలములో తిరుగుచున్నది. ఈ నిశాని,

—బొర్రా పెదనాగిరెడ్డి.

## భీమవరం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 287 of 1951.

పెన్మెత్స వెంకటలక్ష్మీ తిమ్మరాజు గారు — వాది.
వీరంకి వెంకయ్యగారు ... ప్రతివాది.

వాది తెలియజేయునది యేమనగా:— వాదికి మీరు ఇవ్వవలసిన 7-5-1948 తేది ప్రోనోటు బాకీకి వాది యీ దావా దాఖలుచేసినాడు. సదరుదావాలో మీ అప్పియరెన్సు నిమిత్తము 24-12-1951 తేదికి వాయిదా అయియున్నది. సదరుదావాలో మీకేమైనా అక్షేపణలు వున్నయెడల 24-12-51 తేదిన పై కోర్టువారియెదుట మీరు స్వయముగా గాని, ప్లీడరుద్వారా గాని హాజరు చేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము కాగలదని యిందువలన ముగా తెలియజేయడమైనది.

—వి. వెంకయ్య — వాదిప్లీడరు.

## పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. 33 of 1946 E. P. 272 of 1951.

యిన్కొండ వెంకటరత్నం - సాకిన్,
కాకినాడ ... — వాది.
మాగాపు పద్దమ్మ - సాకిన్, వడ్లమూరు
... — ప్రతివాది.

యీ కెంబకు డిక్రిప్రకారం వాదికి ప్రతివాది వల్ల రావలసిన డిక్రీబాకీ రాబట్టుకొనుటకుగాను వాది ప్రతివాది తా॥ యీక్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టువారి యెదుట 8-1-1952 తేదిన ఉ॥ 10 గం॥లకు బహిరంగ వేలం వేయబడును గనుక కావలసినవారు హాజరుకావలెను. షరాయిషీ వాటి వద్ద సేలు ఆమీనుగారి ఆఫీసులోనున్నవి. లేక కోర్టు డిప్యూటీ నాజరుగారి ఆఫీసులోను చూడవలెను.

షెడ్యూలు:— తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తా॥ సామర్లకోట సబురిజిస్ట్రారులోచేరిన గవర్నమెంటు రాగంపేట గ్రామం తా॥ ప్రతివాదికి 16-6-1938 తేదిగల రిజిస్టర్ విక్రయ దస్తావేజుద్వారా దఖలుపడి ప్రతివాది స్వాధీన సాక్షర్ధు క్తములోయున్న సెటిల్ మెంటు జిరాయితీ భూమివివరం:- 1-వ ప్రతి జిరాయితీకల్లం లివిజను సర్వే నెం 163/5 కు భూరా యకు 1-64 ట్లలో వుత్తరంవైపు యకు 0-51½ ట్లు భూమికి హద్దులు:- [తూ] మద్దిపూడి సత్యం తా॥ భూమి [ద] యెలుబండి సత్యం తా॥ భూమి [ప] బయ్యన వెంకన్న తా॥ జిరాయితీ [వు] యెలుబండి కొండయ్యవగైరా తా॥ జిరాయితీ. 2-వ ప్రతి డిటో గ్రామం తా॥ జిరాయితీ మెరక లివిజను సర్వే నెం 164/5 కు భూరా యకు 0-77 ట్లలో మధ్య యకు 0-26½ ట్లుకు హద్దులు:- [తూ] మద్దిపూడి కాశయ్య తా॥ జిరాయితీ [ద] యెలుబండి సత్యం తా॥ జిరాయితీ [ప] యెలుబండి కొండయ్య తా॥ జిరాయితీ [వు] యెలుబండి తిర్పతయ్య తా॥ జిరాయితీ. పైరెండునెంబర్లు తా॥ యకు 0-30½ ట్లు జిరాయితీ మెరక పల్లంభూములున్ను, ఇందలి నానావిధమైన ఫలవృక్షములు మామూలు మార్గములు నీటివసతులున్ను యీజమెంటువగైరాలు సహా.

—Upset price Rs. 500/- and 200/-

—దేవరి నారాయణమూర్తిశర్మ,
వాదిఅడ్వకేటు.

# ప్రకాశంగారిహయాంలో వర్తకులుపడ్డ పాట్లు

—ప్రజాపార్టీని బలపరచాలనేవారికి కావలి వైశ్య ప్రముఖుని హెచ్చరిక

ఈవారంలో చాలమార్పు కనబడుతుంది. కావలి టౌనులోకూడా పెద్దలంతా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటువేయాలని నిర్ణయించి పనిచేస్తున్నారు.

26 తేది వెంకటరంగం రావు సందర్భంలో గుర్రం కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో, కొందరు వైశ్య యువకులు వైశ్యసంఘం ప్రజాపార్టీ అభ్యర్థిని బలపరుస్తున్నదనే తీర్మానం తీసుకరాగా, సమావేశం అంగీకరించ జరుగడం లేదని, ఇలాటి ముఖ్యసమస్య విషయంలో తొందరపడి ఒక నిర్ణయానికిరావడం సబబు గాదని, అదీగాక ఒకసంఘం ప్రత్యేకంగా ఒకపార్టీని బలపరుస్తుందనడం కేవలం సంకుచితమని చెప్తూ, ప్రకాశంపంతులుగారి పరిపాలనలో వర్తకులకు యెంత అన్యాయం జరిగిందో అధ్యక్షులు వివరించారు. అనుమాలశెట్టి వెంకటేశ్వర్లు గారుకూడా ఆతీర్మానాన్ని వ్యతిరేకించారు. తీర్మానం త్రోసివేయబడింది. వైశ్యులు కేవలం సంకుచితముగా, వ్యక్తిగత అభిమానాలను రాజకీయాలలో జొప్పించకుండా తమవర్గానికి ఏపార్టీ అధికారానికివస్తే క్షేమదాయకమో ఆలోచించి ఒక నిర్ణయానికిరావడం సముచితంగా వుంటుంది. అంతేగాని వైశ్యసంఘమంతా ఫలానిపార్టీకి ఓటుచేస్తుందనే తీర్మానం చేస్తే, దానివల్ల సంఘంలో చీలికతేర్పడుతుంది. అందువల్ల వైశ్యులుగాని, మరెవరుగాని తెలకాలపాత్రీలనెరిగి వర్తించడం బాగుంటుందని మా మనవి.

రామకృష్ణారెడ్డిగారు డబ్బు వెదజల్లుతున్నారు. ఏ కార్యమందైనప్పు అందరూ కూలితీసుకొని పనిచేస్తున్నారట. వారికి వచ్చినవారుగాబట్టి ప్రజాపార్టీని బలపరుస్తూ నినాదాలిచ్చెబోయి, కొన్నిచోట్ల కృతిరేకంగా యిస్తున్నారట. యెంత హాస్యాస్పదమో చూడండి!

అసలు రామకృష్ణారెడ్డిగారు తన పదవి కోసం కమ్యూనిస్టులకు అత్యంత సన్నిహితుడయ్యాడు. తన నాయకుడు ప్రధానిగా వుండగా కమ్యూనిస్టులపై నిర్బంధంలడ్డ నిర్బంధాలకంటే, తర్వాత అధికంగాలేవు. కడకు ఈనాడుకూడా ప్రకాశం తనపార్టీకి కమ్యూనిస్టులతో పొత్తులేదంటే, ఈయన భాయి భాయి అంటాడు. పదవీ వ్యామోహంలో అన్నీ విస్మరిస్తారు పాపం! ఇలాటి అస్థిమిత రాజకీయవాదిని, పదవీ వ్యామోహపరుణ్ణి, దౌర్జన్యవాదిని ప్రజలు కనిపెట్టివుండడమవసరం. ఓటర్లు అభ్యర్థులమధ్యవుండే యీ తారతమ్యాన్ని గ్రహించి, కాంగ్రెస్ అభ్యర్థికి విజయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాము. (ప., వి.)

## వాకాటి వీరారెడ్డి సత్రం

శ్రీమతి కొండా రుక్మిణమ్మగారి విరాళం రు 500/- లు పంపినందుకు వందనములు. శ్రీ బన్న పురెడ్డి కృష్ణారెడ్డిగారి వాగ్దానం ప్రకారం 5 వేల రూపాయలు 10 తేదిలోపల పంపుతామనుట ముదావహం.

| | |
|---|---|
| ఇంతవరకు వసూలు | రు 95146.0.0 |
| బిల్డింగు కొనుగోలు | రు 84500.0.0 |
| రిజిస్ట్రేషను ఖర్చులు | రు 7101.4.0 |
| మొత్తం ఖర్చు | రు 91601.4.0 |
| | 916 1.4.0 |
| నిల్వ | రు 3544.12.0 |

బంగారు త్వరలోనే వ్యాఖ్యానం చేయగలరు.

## కాంగ్రెస్ చెయివాడితనం!

ప్రకాశ్ కాంగ్రెస్ కార్యాలయం కార్యదర్శి అసమర్థతనే అనుభవిస్తున్నాం. కాని చెయివాడితనంగల భుసదుసూదు అంటారు విసెంట్ కోర్టులో! ముందుగానే మేల్కొని అభ్యర్థులవారు నిజానిజాలు విచారించటం మంచిది కదా?

# హరిజనులకు కాంగ్రెస్ ఏమిచేయలేదనడం మాతృద్రోహమే!

—★—

అంబేత్కార్ పార్టీవారి కువిమర్శలు:
హరిజనులకు కాంగ్రెసే శరణ్యం!

నెల్లూరు రిజర్వుడుసీటుకు మస్తానయ్య అభ్యర్థి అన్నారు.

స్వర్ణ వేమయ్య:- ఈయన అంబేత్కార్ పార్టీ అభ్యర్థిఅట. కమ్యూనిస్టుల సహాయముతో పోటీచేస్తున్నాడు. ఈయన రిపబ్లిక్ ఇన్‌స్పెక్టరుగా ప్రభుత్వోద్యోగంలోవుండి రిటైర్ అయి రాజీనామా ఇచ్చివచ్చిన వ్యక్తి. ఇంతకుముందు ప్రజాసేవ ఎరుగడు. ఇక్కడ అసెంబ్లీ అభ్యర్థిత్వాలు పూరకేవున్నట్టు అందులో ఒకటి దుబ్బుకొని పోదలచ్చునని దిగినట్లుంది!

ఈయన, హరిజనులకు కాంగ్రెసు ఏమిచేయలేదని విమర్శిస్తున్నారు. మనదేశంలో హరిజనులకు కాంగ్రెస్ చేయకుంటే మరెవ్వరు చేశారు? అధికారంలోకి రాక ముందు, వచ్చినతర్వాతకూడా హరిజనులకు కాంగ్రెస్ యెంతసేవ చేసింది? కాంగ్రెసే హరిజనోద్ధరణను ప్రారంభించకుంటే, శాసనసభకు పోటీచేయుటకు ఈ పెద్దమనిషికి ప్రత్యేకావకాశం ఎట్లాలభించేది? ఎంతోమంది క్రిస్టియనులు, యితర తెగలవారందరూ వుండగా వాళ్ళందరికీ ఈ అవకాశం రాలేదేదా? ఇదీగాక ప్రభుత్వసహాయంతో ఎన్ని హరిజనహాస్టళ్లు నడపబడుతున్నాయి? ఎంతమంది హరిజన బాలబాలికలు పట్టభద్రులు, డాక్టర్లు, ఇంజనీరింగు కోర్సులకు వుచితంగా విద్యనభ్యసించడంలేదు? గాంధీజీ అనే మహత్తరవ్యక్తి, కాంగ్రెసనే మహోన్నతసంస్థ లేకుంటే హరిజనులు ఏస్థితిలో వుండేవారో వూహించలేముగదా! అందువల్ల కాంగ్రెస్‌వల్ల అభివృద్ధిపొంది, దాన్ని దుయ్యబట్టడమంటే పాలుత్రాగి రొమ్ముగుద్దడంగా వుంటుంది. ప్రజలు యిలాటి మాతృద్రోహాలను కనిపెట్టి వుండడం అవసరం.

# కౌన్సిల్ స్థానిక సంస్థలస్థానానికి నెల్లూరునుండిఅయిదుగురు?

——:o:——

చివరివరకు వీరందరూవుంటే రెండు స్థానాలు చిత్తూరికే పోతాయి!

——o——

నెల్లూరు, చిత్తూరుజిల్లాలకు కలిపి స్థానిక సంస్థల తరఫున కౌన్సిలుకువున్న రెండుస్థానాలకు అనేకమంది ప్రయత్నించేట్లువున్నది. జిల్లాబోర్డు, మునిసిపాలిటీలు, మేజర్ పంచాయితీబోర్డులలోని సభ్యులు ఇందులో ఓటర్లవుతారు. మనజిల్లాలో జిల్లాబోర్డు, నెల్లూరు మునిసిపాలిటీగాక కనిగిరి, కందుకూరు, కావలి, అల్లూరు, కోవూరు, బుచ్చి, నాయుడుపేట, వెంకటగిరి, మేజరు పంచాయితీబోర్డులున్నవి. వీటన్నిటి ఓటర్ల సంఖ్య 215 చిత్తూరుజిల్లాలో, 216 ఓట్లు వున్నవి.

ఈస్థానాలకు మనజిల్లానుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మంగు వెంకన్న, స్వతంత్రంగా మద్రాసు మైకా అసోసియేషన్ కార్యదర్శి బొల్లిపల్లి దశరథరామిరెడ్డి, నార్త్ ఇండియా మైకామైన్స్ అసోసియేషన్ కార్యదర్శి పూరంరెడ్డి రమణారెడ్డి, కొమ్మి లక్ష్మయ్య, కండికట్టు కృష్ణయ్యగారలు ప్రయత్నిస్తున్నారు.

చిత్తూరుజిల్లాలో ఇప్పటికి తెలిసినంతవరకు కాంగ్రెసు అభ్యర్థిగా మాధమునిరెడ్డి, స్వతంత్రముగా పల్లికేటి రాజారెడ్డిగారలు ప్రయత్నిస్తున్నారట.

మన జిల్లాలో చివరవరకు ఇంతమంది వుంటే రెండుస్థానాలు చిత్తూరువారికే పోతాయేమోనండి!

# ఆంధ్రదేశంలో మొదటి ఎలక్షన్ నిలుపుదల?

కాకినాడ అభ్యర్థి మరణం కారణంగా!

కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్లు దాఖలుచేసిన 17 గురిలో ఒకరైన పెండెం వెంకటరత్నం అనే అభ్యర్థి ఆకస్మిక మరణం కారణంగా, ఆ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నిక నిలుపుదల చేయవలసివస్తున్నది.

ప్రజా ప్రాతినిధ్యచట్టం 52 సెక్షన్ ప్రకారం నామినేషన్ల పరిశీలనానంతరం పోటీలోవున్న అభ్యర్థి ఎవరైనా మరణిస్తే అనివార్యం భావించవలసి, ఎన్నిక వాయిదావేస్తూ, ఎలక్షన్ కమీషనుకు రిటర్నింగ్ ఆఫీసర్ తెలుపుకోవాల ఈ నిబంధన ప్రకారం ఆ నియోజకవర్గంలో ఎన్నిక వాయిదా పడుతోంది.

తిరిగి నామినేషన్ల దగ్గరనుండి తతంగం ప్రారంభించాలి. ఐతే ఇప్పటికి నామినేషన్లు వేసినవారుమాత్రం తిరిగి నామినేషన్లు కొత్తగా వేయనవసరంలేదు.

# కోవూరులో కాంగ్రెస్ అభ్యర్థి విజయపథంకా!

ముందు వూహించనంతమార్పు కనబడుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థికి పోటీవుండేది కమ్యూనిస్టని, కాంగ్రెసుకు జయమంటే ప్రమాదమని అందరూ గ్రహించారు. కాంగ్రెస్ అభ్యర్థి శేషురెడ్డి తప్పక గెలుస్తారు.

వీరారెడ్డిగారికి మా విజ్ఞప్తి:- మీరు పక్షంగా ఆలోచించినా గెలిచే అవకాశం లేదనేది మీకు తెలిసినవిషయమే. అలాంటప్పుడుకూడా పోటీచేయడంవల్ల కలుగగల ఫలితాన్ని మీరు వూహించిఃట్టులేరు. కమ్యూనిస్టులపోయే ఓట్లు మీకెవ్వరూ చీల్చలేరు. మీలో మీరు చీల్చుకున్న దుకల్ల మధ్యలో కమ్యూనిస్టు వచ్చేందుకు పోవుతుంది. ఈ ఫలితము మాకుగాని, మీకుగాని వాంఛనీయం గాదుగదా! దీర్ఘదృష్టితో పునరాలోచించుకొని కాంగ్రెస్ అభ్యర్థిని బలపరిస్తే జిల్లాకు మేలుకు ఎంతో సేవచేసినవారౌతారు.

# ఆచరణాసాధ్యంగాని ఆదర్శాల పట్టికగాక ఆచరణయుక్తమౌ కార్యప్రణాళికే కావాలి!

## కమ్యూనిస్టు - కాంగ్రెస్ యెలక్షన్ ప్రణాళికల తారతమ్యమిదే!

పారిశ్రామిక రంగంలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌కన్నా యోగించే కమూనీదని తెలుసు కున్నాం (చూ. జమీన్ రైతు 30-11-51)

ఇక వ్యవసాయరంగంలో భూమి సంస్కరణల విషయంలో అందరికన్నా మాదే ముందడుగు అంటున్నారు కమ్యూనిస్టులు. కాని "మాటలను, చేతలకు కావలసినంత తేడా" అని 1917-23 కాలపు సోవియట్ రష్యా అనుభవమే చాటుతుంది, యెవరికా కానో యెంచుకు?

చైనా నాయకుడు మౌసేటుంగ్ అన్నారు "వివిధ దశలుగుండా పురోగమనం సాగవలసిందేకాని, ఒక్కసారిగా దుప్పిగంతు వేయటం అసంభవం" అని.

ఒక్క పారిశ్రామికరంగంలోని సంస్కరణలవిషయంలో నేగాక, యేరంగంలోనూ యిదే నీతివర్తిస్తుంది.

### అరాచకం కావాలా?

జమీందారులు, ధనిక భూస్వాములు, పల్లెటూరి పెద్దరైతులకు నేటి సాంఘిక వ్యవస్థపై గల ప్రాధాన్యం, పలుకుబడి తృణీకరించరానిది. వారి ప్రాధాన్యము తగ్గించే కాలం (అది తగ్గించటమే గొప్ప తాత్వికవిప్లవం రావలసివుంది) వారి ప్రాబల్యాన్ని, యాజమాన్యాన్ని ఒక్కసారిగా తల్లక్రిందులు చేయాలనటం అరాచకం తోనూ, తిరుగుబాటుతోనూ చెలగాటం ఆడటం వంటిది.

రష్యాలో 1918 - 23 మధ్యకాలంలో జరిగిన అంతరంగిక కల్లోలాలు, రైతుల తిరుగుబాటునుండి యీ గుణపాఠమే నేర్చుకోవాలి.

ప్రజలలో ఆర్థికవిప్లవానికి అనుకూలమైన భావవిప్లవంరానిదే, యిలాంటి గొప్ప తారుమారు సంస్కరణలు తలపెట్టడం అత్యంత ప్రమాదకరం. బాధ్యతతో మెలంగువారెవ్వరు సాహసించరానిపని. అట్లని వ్యవసాయకరంగంలో కాంగ్రెస్ అభివృద్ధి నిరోధక పంథానను సరిస్తున్నదనటం కేవలం అవివేకం.

ఎవ్వరూ కలలోనైన వూహించని 1931 లోనే కరాచీ ప్రాథమిక హక్కుల తీర్మానంద్వారాను, 1938 ఫైజ్‌పూర్ వ్యవసాయ ప్రణాళికద్వారాను, విఖ్యాత 1942 ఆగష్టు తీర్మానంద్వారాను వ్యవసాయ సమస్యలపట్ల కాంగ్రెస్‌యొక్క అభివృద్ధిదాయకమగు విప్లవ ధోరణి సువ్యక్తమైంది.

దాన్ని గుర్తించక పోవటమే, కుమారప్ప కమిటీ నివేదిక, యింకా అనేక స్థానిక వ్యవసాయ సంస్కరణల కమిటీల నివేదికలు వుండనే వున్నయ్. వాటన్నిటిని తరచి చూస్తే, కమ్యూనిస్టులుగాని, మరే పార్టీవారుగాని, గావించే కూనగలు, వాగ్దానాలకు కాంగ్రెసు యెందుకూ తీసిపోదనే ధృవపడుతుంది.

### క్రొత్తవైరి వర్గం

ఒక్క విషయంలో మాత్రమే కాంగ్రెస్‌తో కొన్ని పార్టీలు యేకీభవించవు. అది నష్టపరిహారం విషయం. నేటి రాజ్యాంగం మార్చబడనిదే, కాంగ్రెస్‌గాని, మరే పార్టీగాని

## పండిట్ నెహ్రూ ఆంధ్రదేశ పర్యటన

డిశెంబరు 26 ఉదయం 9 గంటలకు బెంగుళూరులో బయలుదేరెదరు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| హిందూపురం | ఉ॥ గం 11.30 | సభ | విజయవాడ | ,, ,, | 8.30 | సభ |
| అనంతపురం | మ॥ ,, 1.30 | ,, | నూజవీడు | ,, ,, | 10.30 | ,, |
| గుంతకల్లు | సా॥ ,, 4. 0 | కేసీకపాక | ఏలూరు | ,, ,, | 11.15 | ,, |
| గ్రామికులసహకారసంఘభవన | శంకుస్థాపన | | తాడేపల్లిగూడెం | | 12.45 | ,, |
| డోన్ | సా॥ గం 6. 0 | సభ | కొవ్వూరు | సా॥ ,, | 1. 45 | ,, |
| గిద్దలూరు | రా॥ ,, 8.30 | ,, | రాజమండి | ,, ,, | 2. 30 | ,, |
| నర్సారావుపేట | ,, ,, 11. 0 | ,, | కాకినాడ | ,, ,, | 4. 45 | ,, |
| గుంటూరుచేరుట | ,, ,, 12.15 | — | తుని | రా॥ ,, | 7. 15 | ,, |
| డిశెంబర్ 27 తేది | | | అనకాపల్లి | ,, ,, | 8. 15 | ,, |
| గుంటూరు | ఉ॥ ,, 7. 0 | సభ | విశాఖపట్నం | ,, ,, | 9. 0 | ,, |

28 తేది ఉదయం 8 గంటలకు విశాఖపట్నంనుండి విమానంలో పాట్నా ప్రయాణం. నెహ్రూగారి పై ఆంధ్రదేశ పర్యటనకు స్పెషల్ ట్రెయిన్ యేర్పాటు గావించబడింది. అన్ని ప్రదేశాలకు స్పెషల్ రైలులోనే వస్తారు.

### కాంగ్రెస్ ఎవరికీ తీసిపోదు

దున్నేవానికే భూమి అను మనుధర్మ సూత్రాన్ని కాంగ్రెస్ అమలు జరుపుటకు కంకణం కట్టుకొనియే వున్నది. ఆ సూత్రమును ఆచరణలో పెట్టుటకు అనుకూల వాతావరణాన్ని వినోబాజీ సృష్టిస్తున్నారు. అంతేగాని కేవలం భూమికల రైతులలో పంచే భూదానాల ద్వారానే భూమి సమస్యను కాంగ్రెసు పరిష్కరింపదలచుకోలేదు. వాస్తవపరిస్థితుల ననుసరించి

నష్టపరిహారం యివ్వక తప్పదు. కావున నేటి పరిస్థితులలో కాంగ్రెస్ చెప్పేదే ఆచరణయుక్తమైన సౌమ్యమార్గం. పొందిన నష్టపరిహారాన్ని జమీందార్లు, భూస్వాములు విలాస ఖర్చుల క్రింద దుర్వినియోగించకుండా, ప్రజోపయోగ పరిచకుండా కట్టుదిట్టములు చేయలేము. నిర్మాణాత్మకమైన, అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు మాత్రమే వినియోగమయ్యేట్లు చూడవచ్చు. అంతేగాని యిప్పటికే తల

# నీతి, నిజాయితీలేని కమ్యూనిస్టు కొండయ్య

( 2 వ పేజీ తరువాయి )

ఇక ఈయన నిజాయితీ కన్న. ఈయన ఆత్మకూరులో కమ్యూనిస్టుపార్టీ బలపరచే అభ్యర్థిగా పోటీచేస్తున్నాడు. రాపూరులో కోరినమ్మ రమణయ్య కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా నిలుస్తున్నాడు. న్యాయాన్ని నీతిని పాటించేట్టయితే, తనలో నిజాయితీఅంటూ వుండేట్టయితే రాపూరులో రమణయ్యను హృదయపూర్వకంగా బలపరచాలికదా! కాని ఈయనేమనుభావంతో చేస్తున్న తెలుసా? రమణయ్యకు వ్యతిరేకంగా, రాపూరులో బాబూనాయుడుకు గారిని ప్రోత్సహించి, కలవాయి. విరుపూరు ఫిర్కాల లో తనపలుకుబడినంతా నాయుడుగారికిస్తున్నాడు. ఇదంతా తన పోటీకి కావలసిన ధనసహాయం, కార్లసహాయం పొందేదానికోసం ఎల్లకరిగిన నక్కమే.

అట్యుదయం కోసమైతే తన్ను తాను పిల్చుకొనే ఈ కొండయ్య ప్రజలతో సంబంధంలేని ఒకలక్షాధికారికి అంతలా చేరాల్సినటుర్తి ఎందుకుపట్టింది?

లక్షాధికారులలో ఈయనచెలిమి ఈనాటిది గాదు. మొదటినుండి వారి సహాయం, సహకారాలతోనే నడుస్తున్నది ఈయన రాజకీయ జీవితం. ఎప్పుడూ నెల్లూరుజిల్లాలో లేకుండ మద్రాసులో రాజధానిలో కాలం వెళ్ళబుచ్చుతాడు.

ఈయన తాలూకా కొరకు తన సర్వస్వం అర్పించాడట ఏమి అర్పించాడో? ఆయన వద్ద యింకా ఎంత ఆస్తి వుంచుకున్నాడో? ఇప్పుడెంత వుందో? ఎంత దేనికి అర్పించాడో ఆ యెలక్షన్ కమిటీయే తెలియజేస్తే బాగుంటుంది. ఈయనపేరులో ఆస్తికేమి, వున్న ఆస్తం తా

కల్లి చేసుకోవుంది. ఈయన పటాటోపాలకు ఇంటినుండి చిల్లికవ్వరాదనేది ఆయన స్వగ్రామ ప్రజలు చెప్పే పరమసత్యం. ఇక ఈయన ఎక్కడనుండి తెస్తున్నాడనేది బయటపడితే ఈయన లక్షాధికారులు, నిజాయితీ, నీతిల యట్టు బయటపడి. ఎప్పుడూ లక్షాధికారుల వెంటనుండే ఈ వ్యక్తి ఇక వారి కొరకు అర్థించడం ఎంత మోసంగా వుంటుందోచూడండి!

రాజకీయాలలో కపటవేషం, పార్టీకి ద్రోహం; మాటలలో కమ్యూనిజం, చేతలలో లక్షాధికార్ల సాన్నిహిత్యం ఇదీ ఈయన ప్రజాసేవా కార్యక్రమం. వీటిలో ఏది అసత్యమో చెప్పమనండి!

ఇలాటివ్యక్తికి ఓటివ్వటమంటే నీతిని, నిజాయితీని మంటగలపడమే కాగలదు. అందువల్ల ఆత్మకూరు తాలూకా ఓటర్లు ఇది గమనించి తమ ఓటును సద్వినియోగపరచడం అవసరమై వున్నది.

### కాలగతి నాపలేము!

—పండిట్ నెహ్రూ

ఇదొక విప్లవయుగం. నేను ప్రపంచములో గొప్ప గొప్ప మార్పులు జరుగుతున్నాయి. మనంకూడ శాంతియుతంగా ఆ మార్పులన్నీ తేవాలనే కాంక్షిస్తున్నాము. అంతేగాని 'యిపుడు దేనినిజరుగుతుండో నిలబడిచూదాం' అనుకోటానికి వీలులేదు. ప్రజాభ్యుదయాన్ని యెవ్వరూ అడ్డలేరు. శాంతియుతంగా ప్రజాభ్యుదయాన్ని సాధించకపోతే, విప్లవాత్మకంగా ఆ మార్పులు వస్తాయి. కావున కాలగతిని కనిపెట్టి మనమేమనము మరోకటం చేయ్యాలి.

మున్ముందు గావున్న పెద్ద సమస్యలతోపాటు క్రొత్త వైరివర్గాన్ని ప్రభుత్వం యీ పరిస్థితులలో కొనితెచ్చుకోవటం అనాలోచితము.

ఇవాళే కమ్యూనిస్టుల లక్ష్యం ఆచరణయోగ్యంగాని అనేక గొప్పలు చెప్తున్నారు. రైతుల అప్పులు రద్దుచేస్తారట. కార్మికులకు జీతాలు పెంచుతారట. పోలీసుశాఖ యెత్తివేస్తారట నిర్బంధ ఉచితప్రాథమికవిద్యయిచ్చి ప్రస్తుతం అమలునందున్న రాజ్యాంగ వ్యవస్థనంతటినీ అంతమొందించుతుందట. కమికొడ్డులను నిర్మిస్తుందట. ధనికులకత్తిన మన్నులు తినాలని చేస్తుందట. ఇలాగే అనేక ఆదర్శాలను యెలక్షన్ ప్రణాళికల్లో చెప్తున్నారు కమ్యూనిస్టులు. అవి ఆదర్శాలేగానికత్తిన ఆచరణయుక్తమగు కార్యాలవు.

### బాధ్యతారహిత ఆదర్శాలు

తమ ఆర్థికశక్తి, స్తోమతులతో పోల్చుకుంటే యిన్నిట్లో యివన్నీ ఆచరణయుక్తంకావాలని తెలివిగల ప్రతి ఒక్కరున్న అంగీకరిస్తారు. బాధ్యతగలవారుగాని, యికముందు బాధ్యత వహించవలసినవారు గాని యిలా బాధ్యతారహితంగా చేరాలు కల్పించరు మన సంపద యెంత? మనశక్తి యెంత? వనరులలో మన చేతులలో యెంతధనముంటుంది? యింత ఆదాయం మెంటుంది? యిత్యాది వాటిని ఆలోచించి, ఆచరణయోగ్యమైన కార్యక్రమం వారి ప్రణాళికలను అమలు జరుపుటయుక్తం గాని, ఆదేయాలను ప్రకటించి, నిరాశలో ముంచివేయుటమాత్రం అవివేకం.

ఈ దృష్ట్యా కమ్యూనిస్టు ఎన్నికల ప్రణాళిక ఆచరణసాధ్యంగాని ఆదర్శాల పట్టికమాత్రమే అనిపించుకుంటుంది. ఆచరణతో సంబంధంలేని ఆదర్శాల ప్రకటనలవనమూలతో యింత కన్నకూ పెద్దమాటలు చెప్పటకూడా కాంగ్రెస్ సాహసించకలదు విజానికి సాహసించింది కూడా! "గ్రామీణుల రాజ్యం" అంటే పాలకులు, పాలితులు అనే తారతమ్యంలేని సర్వసమర్థ ప్రజారాజ్యం అనలేదా గాంధీమహాత్మ కూడ కాంగ్రెసు నాయకుడుగా గాంధీజీ ఆశించాడు. అంతకన్నా గొప్ప ఆశయం చెప్పకలదా యెవ్వరయినా!

కాబట్టి కుప్పకూడుదర్శాలుగాక, ఆచరణయుక్తమగు కార్యప్రణాళికే కావాలి; అదే కాంగ్రెస్ యెన్నికల ప్రణాళిక విశిష్టత.

శ్రీవాణీ బుక్ డిపో
సైవతప్పు అండ్ బట్టబెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్నివిధముల స్టేషనరీసామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకుతాయి.

కాంగ్రెసేతర పార్టీలకు ఓటు యిస్తే

# అయ్యగారిని చేయబోతే కోతి అయినట్లు దేశంచిన్నాభిన్నమైపోతుంది!

---

## కాలేకడుపుకు గంజినీళ్లు పోసినట్లు దేశాన్ని ఆర్థిక పతనంనుంచి కాపాడింది కాంగ్రెసే!

కాంగ్రెసు దేశపరిపాలనా భారాన్ని వహించవలసిన సమయంలో పరిస్థితులేమీ సక్యంగా లేవు. మార్గమంతా కంటకావృతంగా వుంది.

దేశవిభజన ఫలితంగా రేగిన మతోన్మాదంలో పదిలక్షల ప్రజల నిండుప్రాణాలు నిలువునా కోల్పోవటమేగాక ప్రపంచంలో ఎన్నడూ కనివిని యెరుగనంతటి భారీయెత్తున దాదాపు కోటిమంది ప్రజలమార్పిడిలాంటి అసాధారణ సమస్యల నెదుర్కొని పరిష్కరించవలసివచ్చింది. తూర్పు పశ్చిమపాకిస్థానాలనుండి కొంపగోడు - యిల్లువాకిలి వదలుకొని 85 లక్షలమంది కాందిశీకులు వచ్చారు పడమరై. స్వాతంత్ర్యానికిముందు వారంతా అక్కడ కుంచిబ్రతుకు బ్రతుకుతున్నవారే. వారందరికీ కూడు-గుడ్డలు యిచ్చి, పునరావాసం కల్పించాలంటే సామాన్యమైన విషయంగాదు.

సోదరమానవుల పునరావాసాదికముల వంటి క్లిష్టసమస్యలిట్లుండ కాంగ్రెసు అధికారంలోనికి వచ్చిననాటికే ఆహార - వస్త్రసమస్యలు గూడ క్లిష్టముగ నేవున్నాయి. దానికితోడు దేశవిభజన ఆహారసమస్యను మరింత క్లిష్టపరిచింది. వీటికి తోడు అతివృష్టి - అనావృష్టివల్ల కరవుకాటకాలు మరింత హెచ్చయినాయి. ఇన్ని చిక్కు సమస్యలలోనుంచి ప్రభుత్వరథాన్ని ఒడుదుడుకులు లేకుండా నడుపుకురావటం స్వల్పమైన పనిగాదు. కంట్రోల్లు కేవలం సమస్యాపరిష్కారానికి మార్గం గాకపోయినా, కాలేకడుపుకు గంజినీళ్ళవలె కొనప్రాణంతో నిల్చుటకైనా ఉపయోగపడ్డాయి.

జమీందారీలరద్దు, మద్యనిషేధం, ఉపన్నుపన్నురద్దు, శాస్త్రీయ విజ్ఞానవ్యాప్తి, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణం, పోస్టలు, టెలిగ్రాఫు, మోటారురవాణా జాతీయంచేయుటం, గ్రామాలలో పోస్టాఫీసులు పెంపొందించటం, జ్యుడిషియరీని ఎగ్జిక్యూటివ్‌నుండి విడదీయటం లాంటి లాభకార్యములకోసం కాంగ్రెసు చేసింది చాలగొప్ప.

ఇతరపార్టీలుగూడా కాసనాత్మకంగా విప్లవకరమైన మార్పులు తెచ్చేదిలేదు. వారు చెప్పేదల్లా యేమంటే కాంగ్రెస్‌కన్నా ఎక్కువగా చేస్తామంటారు. షేక్స్పియర్ చెప్పినట్లు "పనివారు బాగుచేయబోతే ఉన్నదాన్ని చెడగొడతారు" దీన్నే మనం తెలుగులో "అయ్యవారిని చెయ్యబోతే కోతి అయినట్లు" అంటాం. అంతకన్న పుట్టుకొస్తున్న కొత్తపార్టీలు కొరిగించేదేమీ ఉండబోదు.

దేశంలో విభిన్న కార్యక్రమాలుగల రాజకీయపార్టీలు రెండే వున్నాయని నా నమ్మకం; అవి కాంగ్రెసు - కమ్యూనిస్టుపార్టీలు మాత్రమే. సోషలిస్టుపార్టీ కూడ ఉన్నావని అన్నా, కాంగ్రెసు ఆమోదించిన సోషలిజమే గనుక ఆ పార్టీని గణించవలసిన అవసరంలేదు. ఇతర పార్టీలన్నీ అధికారపేటులో పొందిన నిరాశా, నిస్పృహాలనుండి ఉద్భవించిన పార్టీలేగాని నిర్దుష్టమైన రాజకీయ పార్టీలుగా చెప్పలేవు.

కాంగ్రెస్ తప్ప మరేఇతర పార్టీని గత



సేవాచరిత్ర, అనుభవము, శక్తి, అక్కడక్కడ తప్పులు లేకపోలేదు, అనుభవంద్వారా గుణపాఠాలు నేర్చుకుంటూ ప్రజాసేవ చేయగల సంస్థ కాంగ్రెస్ ఒక్కటే. కమ్యూనిస్టుపార్టీ మాటామాటంటే తోడి మానవుల నెత్తుటితో ముడ్డయిపోయి. దేశద్రోహానికైన, ఇతరములు కార్యక్రమాలతో వున్నారు. కావున రిలపెట్టిన కార్యక్రమాలు అమలుజరిపే లక్షితాపత్రయం గల్గి, అనుభవంవున్న కాంగ్రెసుపార్టీకే యీసారికూడ గెలిపించుకోవటం మనకనీసధర్మం.

('స్వతంత్ర' వ్యాసానుసరణ)

### కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 181 of 1948 E. P. 277 of 1951

కాకాని వెంకటాద్రిగారు —వాది.

కాళ్ళ అరవాలమ్మ ... —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీ బాకీకిగాను ప్రతివాది తాలూకుతోడ జప్తు ఆస్తి అనగా కరకూరు గ్రామంలోని జమీందారీ రెవాయితీ మెరక భూములు పై కోర్టువారి యెదుట 18-12-51 తేది పగలు 11 గం॥ లగాయతు వేలము కాబడును. —దామర్ల లక్ష్మీవెంకటరమణరావు. వాదిఅడ్వొకేటు.

డా॥ పట్టాభిసీతారామయ్య

### ఏ. సి సుబ్బారెడ్డిగారిపై అభాండాలు

[మొదటపేజీ తరువు]

గ్రామరెడ్డి, కోదండరామరెడ్డి, కల్లూరిరెడ్డి మల్లారామరెడ్డి మున్నగు వ్యక్తులే పత్రికయొక్క డైరెక్టర్లుగా వున్నారుగదా! ఏదైనా చేయరాని పని చేసినపుడు డైరెక్టర్లమీటింగులో ప్రశ్న తెచ్చి వుండవచ్చుగదా. అలాంటిదేమైనా తీర్మానం వున్నదేమో చూపమనండి. చేసినదే కాలుగాచిన పిట్టుకే రాళ్లువేస్తి అన్నట్లు పనిచేసేవాళ్లకే విమర్శ అంటాయికదండి! చిన్నచిన్న పొరపాట్లు, తప్పులూవుంటే వుండవచ్చు. ఈ ప్రోస్పెక్టసువల్ల ట్రా క్లరర్ల ఉపయోగం, పాలించేటివంటి పద్ధతి మనం గర్హించదగిన విషయముగూడా!

పోను విషయం పత్రికకు చేరలేదు. ఇదొక పెద్ద అభాండం. మేము విచారించగా పట్టణ మునిసిపాలిటీకి గాని - పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటుగాని పోను బిల్లులేవి ఎప్పుడూ పంపలేదని, అవి ఎప్పుడూ చెల్లించలేదని తేలింది. మునిసిపాలిటీ పోను బిల్లు ఇచ్చివుంటే ఎవ్వరైనా చూడవచ్చుగదా! యెంతటి దుష్ప్రచారం!

కావున ఆంధ్ర పత్రికలో చెప్పిన ముఖ్య విషయాలన్నీ కేవలం ఈర్ష్యాద్వేషాలతో నిండియున్నవేగాని నిష్పాక్షిక విమర్శ అందులో కనపడదు.

ఏ. సి. రెడ్డి బోళాబాయి తత్వంగలవాడు. మంచిచెడ్డ లేకుండా ఆశ్రయించిన వారికంతా పనిచేసి పెడతాడు. ఆ పంచేరయించుకొన్న మహాపురుషులే నేటివిప్పుడు ఎక్కువగా దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంతటివారైనా ఆయన తెలుసుకుంటే. ఆయనకు పట్టిన్న శ్రేయకరం. అంతేగాని ఆయన స్వార్థపరుడుగాదు, స్వసంపాద్య దృష్టిలేదు. మొత్తం ఈ వ్యక్తిలో మంచి గుణాలు ఎక్కువగా, చెడ్డ గుణాలు కొద్దిగా వున్నవి. ఒకటిమాత్రం అందరూ సర్వసాధారణంగా చెప్పతగింది. పక్షబలంగా జూచినా, వ్యక్తిపరంగా జూచినా వెయ్యిరెట్లు పొన్నలూరు వీరరాఘవరెడ్డి, ఖండవల్లి కృష్ణారావు గార్లకంటే మేలు.

---

# కందుకూరు తా॥కు చెంచురామానాయుడి సేవ

## అందరుఅభ్యర్థులు ఉపసంహరించుకొని నాయుణ్ణిబలపరుస్తున్నారు

"మన నియోజకవర్గములో 2-1-1952 తేది ఎన్నికలు జరుగనున్నవి. కాంగ్రెసుమహాసంస్థ సాధారణ స్థానానికి శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారిని, రిజర్వుడుసీటుకు శ్రీ కమతం షణ్ముఖంగారిని నియమించిది.

"కాంగ్రెస్‌పై ఎదుటిపక్షంవారు ఎంతదుష్ప్రచారమైనా చేయవచ్చునుగాని, దేశవ్యాప్తంగా వుండి పరిపాలనా బాధ్యతను నెత్తిన వేసుకొని నడపగల రాజకీయ సంస్థ మనదేశంలో మరొక్కటిలేదు. అదీగాక మనదేశానికి అత్యంత క్లిష్టంగా పరిణమించిన ఈ నాలుగు సంవత్సరాలలో ఒడుదుడుకులు లేకుండా దేశంలో శాంతిని కాపాడగలిగినది కాంగ్రెసు ప్రభుత్వాలు. బర్మా లాంటి మన ఇరుగుపొరుగు దేశాలను చూచినప్పుడు ఈ ఒక్క విషయంలో కాంగ్రెసుకు మనం ఎంతో ఋణపడివుంటాం. కాంగ్రెస్‌లో కొన్ని లోపాలు లేకపోలేదు, అవి సవరించుకోలేని పెద్దవికావు. అందువల్ల వ్యతిరేకుల ప్రచారాలకు మోసపోక, కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసిందిగా కోరుతున్నాము.

"కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చెంచురామానాయుడుగారు జిల్లాబోర్డు అధ్యక్షుడైయునదిమొదలు మన జిల్లాకు చేసినసేవ అపారము. వారు 1949 అక్టోబరులో జిల్లాబోర్డు అధ్యక్షపదవి స్వీకరించినపుడు రోడ్లకై ఖర్చు అగుచుండిన డబ్బునకు మూడు రెండింతలుఖర్చుపెట్టి అనేక గ్రామాదులకు రోడ్లువేయించివున్నారు. ఇప్పటికి 1,61,105 రూపాయలు ఖర్చుచేసి 23 రోడ్లను వేయించియున్నారు. ఇంకనూ ఈ సంవత్సరం 21 రోడ్లు వేయు ప్రయత్నములోవున్నారు. పాఠశాలలు, ఆస్పత్రులు, హైస్కూల్లు వీరివలన వృద్ధిజేసిరి.

"శ్రీ కమతం షణ్ముఖంగారు ప్రాథమిక వుపాధ్యాయుడుగావుండి రాజీనామాయిచ్చి కాంగ్రెసులోచేరినవారు. వీరు హరిజనులు. యోగ్యుడు, కాంగ్రెస్ నడిపిన ప్రతి పోరాటంలో పాల్గొని జైలుకువెళ్ళిరి. 1937 నుండి శాసనసభ్యులుగావుంటూ హరిజనసమస్యలలో తీవ్రంగా కృషిజేసిరి.

"కావున కందుకూరు నియోజకవర్గ ఓటర్లందరూ పై ఇరువురు అభ్యర్థులకుఓటిచ్చి, కాంగ్రెసుకు విజయం చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

—కందుకూరు తా॥ కాంగ్రెస్ సంఘం.

### కాంగ్రెస్ అభ్యర్థులకు అందరి ప్రచారం

చెంచురామానాయుడు - షణ్ముఖంగార్లకు లట్టుల సుందరరామిరెడ్డి - వారి సోదరుడు శంకరరెడ్డి, పంచాల సుబ్బయ్య, లత్తిన పెరుమాళ్ళనాయుడుగారలు తమతమ అభ్యర్థిత్వాలను వుపసంహరించుకొని తీవ్రంగా పనిజేస్తున్నారు. దీనితో ఓటర్లలో నూతనోత్సాహం వెల్లివిరిసింది. యే గ్రామానికాగ్రామములో కాంగ్రెసువిజయానికి ఆ గ్రామస్తులే పూనుకొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు కందుకూరు, పొదిలి తాలూకాలలో మారుమ్రోగుచున్నవి. దీనితో ప్రజాపార్టీలో నిరుత్సాహము ప్రస్ఫుటిస్తున్నది. నిరాశ, నిస్పృహావర్పడినవి. ఇక వారి గెలుపుకు ఏమూల లేదనేది నిర్ధారణ అయిపోయింది.

---

### జమీన్‌రైతు బిల్ కలెక్టరును నిలిపినాము

టపుకాలో మా చందాలు, ప్రకటన, వగైరా డబ్బు వసూలుచేయుచుండిన పి. షణ్ముస్వామి చౌదరిగారిని నిలిపి వేశాము. మా ఖాతాదారులు గమనించెదరుగాక.

10-12-51

మేనేజరు, జమీన్‌రైతు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuveri St., Nellore.